అక్రమం..జగదీశ్ రెడ్డి సస్పెన్షన్


జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ నిరసిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బోడుప్పల్ బీఆర్ఎస్ శ్రేణులు

ఘట్ కేసర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ నాయకులను అడ్డుకొని అరెస్టు చేస్తున్న పోలీసులు


సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాప్రా, మార్చి14 : బడ్జెట్ సమావేశాల నుంచి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడం అక్రమమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం ఈసీఐఎల్ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నాయకత్వంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, సీనియర్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి, బద్రుద్దిన్,సాయిజన్ శేఖర్, నవీన్ గౌడ్, మహేశ్ గౌడ్, ముత్యం రెడ్డి,బాబు యాదవ్, షేర్ మణెమ్మ, రవీందర్ రావు, బాలరాజు, రామకృష్ణ, భాస్కర్, బాలకృష్ణ, నర్సింగ్ రావు, పిట్టల నరేశ్, మధుసూదన్ రెడ్డి, మోహన్ పాల్గొన్నారు.

మేడ్చల్ : గవర్నర్ ప్రసంగంలో అసత్యాలాపై మాట్లాడితే సస్పెన్షన్ శిక్ష వేస్తారా అని ప్రభుత్వ తీరుపై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి పిలుపు మేరకు జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌కు నిరసన వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు. మేడ్చల్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్ ఆధ్వర్యంలో 44వ నంబరు జాతీయ రహదారిపై వివేకానంద విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. బీఆర్ఎస్ నాయకులను పోలీస్‌స్టేషన్‌కు తరలించి, సొంత పూచీకత్తపై వదిలిపెట్టారు. బీఆర్ఎస్ మండలాఅధ్యక్షుడు దయానంద్ యాదవ్, నాయకులు విష్ణుచారి, సుదర్శన్, జగన్ రెడ్డి,రాజమల్లారెడ్డి, శ్రీనివాస్ రాజు, సందీప్ గౌడ్, రాజు, నవీన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటేశ్ ముదిరాజ్, రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంజీవరావు పాల్గొన్నారు.

జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలని ధర్నా

ఘట్‌కేసర్ : మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిని సస్పెండ్ అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అనైతిక చర్యని ఘట్ కేసర్ మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద మున్సిపల్ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా జరిపారు. కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఎండి సిరాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, మాజీ కౌన్సిలర్ లు బండారి ఆంజనేయులు, జహంగీర్, నాయకులు రమేష్, పల్లె విజయ్ గౌడ్, దేవరకొండ రాజాచారి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శామీర్‌పేట : జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంతో పాటు తూంకుంటలో బీఆర్ఎస్ నాయకులు ఆందోళన నిర్వహించారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు నోముల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కారంగుల రాజేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు ప్రణయ్ కుమార్, ఉపాధ్యక్షుడు వాణి వీరారెడ్డి, శ్రావణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ రాజ్ కుమార్ యాదవ్, నాయకులు తాడెం సుధాకర్, మహేశ్ గౌడ్, కత్తి బాబు ఉద్యమకారుడు, శంకర్, మురళీ, ఆంజనేయులు, శ్యాంకుమార్, అర్జున్, నర్సింగ్, వీర బ్రహ్మచారి, శ్రీనివాస్, ఆనంద్ యాదవ్ పాల్గొన్నారు. శామీర్‌పేటలో జరిగిన నిరసన కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి, మల్లేష్‌గౌడ్, డీసీఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుమార్, మాజీ కౌన్సిలర్ రాజ్ కుమార్ యాదవ్, హనుమాన్ దాస్, బాబు, నవీన, కుమార్ పాల్గొన్నారు.

బోడుప్పల్ : బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఎదుట ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, నాయకులు రవి గౌడ్, రామచంద్రారెడ్డి, చక్రపాణి గౌడ్, ఉప్పరి విజయ్, సత్యం రెడ్డి, నరసింహ, శంకర్, శ్రీధర్ గౌడ్, శత్రుజ్ఞ, దుర్గపు కృష్ణ గౌడ్ పాల్గొన్నారు.

జవహర్‌నగర్ : జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయడం దుర్మార్గమని మాజీ మేయర్ మేకల కావ్య విమర్శించారు. కేటీఆర్ ఆదేశాల మేరకు మాజీ మేయర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. మాజీ కార్పొరేటర్లు మేక లలితాయాదవ్, జిట్టా శ్రీవాణిశ్రీనివాస్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు భార్గవ్ రామ్, నాయకులు సుధాకర్‌చారి, బండకింది ప్రసాద్‌గౌడ్, అహ్మద్‌పాషా, కృష్ణయాదవ్, సాధిక్, బాలస్వామి, నర్సింహ పాల్గొన్నారు.

జవహర్‌నగర్‌లో మాజీ మేయర్ మేకల కావ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తూంకుంట రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ప్రభుత్వ చర్యలకు నిరసనగా శామీర్‌పేటలో ఆందోళన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

స్కిల్ ఫర్ సక్సెస్ పుస్తకావిష్కరణ

పోచారం : అనురాగ్ యూనివర్సిటీ ప్రొఫెసర్, సైకాలజిస్ట్ డాక్టర్ మహిపతి శ్రీనివాస్‌రావు రచించిన స్కిల్ ఫర్ సెక్సెస్ పుస్తకాన్ని నటుడు విజయ దేవరకొండ ఆవిష్కరించారు. అన్నిరంగాల వారికి, విద్యార్థులకు పుస్తకం ఉపయోగ పడుతుందన్నారు. విద్యార్థులు, యువత, నిరుద్యోగులు ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి పుస్తకం మేలు చేస్తుందని అభిప్రాయపడ్డారు.

కాలనీవాసులకు 'మంద' మద్దతు

బోడుప్పల్, : ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ బోడుప్పల్ బీఎల్ నగర్ కాలనీవాసులు చేపట్టిన ఆందోళనకు స్థానిక బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి మద్దతు తెలిపారు.

సబ్ స్టేషన్ వద్దు.. ప్రజారోగ్య కేంద్రమే ముద్దు..

జనావాసాల మధ్య బోడుప్పల్ పీఎల్ నగర్ కాలనీలో ఏర్పాటు చేస్తున్న సబ్‌స్టేషన్ నిర్మాణ పనులపై స్థానికులు ఆగ్రహంగా ఉన్నారని, సబ్ స్టేషన్ పనులను వేరే ప్రాంతానికి తరలించాలని మంద సంజీవరెడ్డి కోరారు. ఇరుకు రోడ్డు మధ్యలో నుంచి హై టెన్షన్ వైర్లు రావడంపై బీఎల్ నగర్ కాలనీ, సాయి ఎన్‌క్లేవ్, బీఎన్ నగర్, ఎస్‌బీఆర్ కాలనీవాసులు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. సబ్‌స్టేషన్ పనులు నిలిపివేయని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు బీఎల్ నగర్ కాలనీలోని ప్రభుత్వ స్థలాన్ని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి చొరవతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కేటాయించిందని సంజీవరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

అయ్యప్పగుడిలో పూజలు

కీసర : కీసరలోని శ్రీ వరాల అయ్యప్ప దేవస్థానంలో మీనం మాసం కావడంతో కేరళ తంత్రిక ఆచార్యన్ బ్రహ్మశ్రీ కె. ప్రదీప్‌కుమార్ తంత్రి ఆధ్వర్యంలో శుక్రవారం పూజలు చేశారు. స్వామివారికి మహానైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో కీసర శ్రీ వరాల అయ్యప్ప స్వామి దేవస్థానం కమిటీ గురుస్వామి నల్ల బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

సత్యదేవుని కల్యాణం

రామంతపూర్ : ఇందిరానగర్ లోని రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో శుక్రవారం కల్యాణం నిర్వహించారు. రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పూజలు చేశారు. ఈవో భారతి శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదం అందజేశారు. డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్‌గుప్తా, డివిజన్ ప్రధాన కార్యదర్శులు, సంకూరి కుమారస్వామి, ఉలుగొండ నారాయణ దాస్, అంబటి భాగ్యలక్ష్మి, తాళ్ల మంగా గౌడ్, వీణ, శీలం సుధ పాల్గొన్నారు.

ఆనందోత్సాహాలతో హోలీ సంబురాలు

హోలీ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఏఎస్ రావు నగర్‌లోని ఉప్పల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బద్రుద్దిన్, రహీం, బైరి నవీన్ గౌడ్, ఇంద్రయ్య, నాయక్ పాల్గొన్నారు.
- కాప్రా

మల్కాజిగిరి : అల్వాల్ సర్కిల్‌లోని పంచశీల కాలనీలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి డ్యాన్స్ చేస్తు యువతను ఉత్సహ పరిచారు. ఆనందంలో రంగులు చల్లుకుంటు కేరింతలు కొట్టారు. కార్యక్రమంలో రాజేశ్ అగర్వాల్, భరత్‌రెడ్డి, రవి, బసపరాజ్, విజయ వర్ధన్ రెడ్డి, చారి, శ్రీకాంత్, నరేశ్, మిట్టల్, కరిందర్ పాల్గొన్నారు.

బోయిన్‌పల్లిలోని ఇంటి వద్ద ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హోలీ వేడుకలు

ఘట్‌కేసర్‌లో...

జవహర్‌నగర్‌లో..

విద్యుత్ ఉండని ప్రాంతాలు

బోడుప్పల్ : బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలోని ఇందిరానగర్ సబ్‌స్టేషన్ సరస్వతీ నగర్ ఫీడర్‌లో తలెత్తిన సమస్యను పరిష్కరించడానికి శనివారం ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు శ్రీలక్ష్మీ నగర్, విజయపురి కాలనీ, శ్రీనగర్ కాలనీ, ఉదయ్ నగర్, అశోక్ నగర్, సరస్వతి నగర్, ప్రశాంత్ నగర్ కాలనీలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏఈ ఎన్.వేణుగోపాల్ తెలిపారు.

ఉప్పల్ : వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా లైన్ స్ట్రింగ్ పని కారణంగా శనివారం సరఫరా నిలిపి చేస్తున్నట్లు హబ్సిగూడ ఏఈ గణేశ్ తెలిపారు. 33/11 కె.వి. ఐఐసీటీ ఎస్ఎస్ ఫీడర్ పరిధిలోని ప్రాంతాల్లో మధ్యాహ్నం 1 :30 నుంచి సాయంత్రం 4 : 30 గంటల వరకు సరఫరా నిలిపి వేస్తున్నట్లు చెప్పారు. స్నేహపురి కాలనీ, శ్రీ నగర్ కాలనీ, భవానీ నగర్ వీధి నం. 3,4 & 5, వీఎస్టీ కాలనీ (భాగం), పి & టి కాలనీ, ఎస్ డీ ఎఫ్ సీ బ్యాంక్ నుంచి హెచ్ఎంటీ కమాన్, నాచారం ప్రధాన రహదారి ప్రాంతాలు.

కాప్రా డివిజన్ సాకేత్ కాలనీలో హోలీ ఆడుతున్న చిన్నారులు

మేడ్చల్ కలెక్టరేట్ : నాగారంలో జరిగిన సంబురాల్లో పాల్గొన్న మాజీ మున్సిపాలిటీ చైర్మన్ చంద్రారెడ్డి, స్థానికులు

మల్లాపూర్ : మీర్‌పేట్, హెచ్‌బీ కాలనీ డివిజన్‌లో కాలనీ వాసులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి మునుగంటి రాంప్రదీప్

చీర్యాల్‌లో హోలీ వేడుకలను జరుపుకుంటున్న నాయకులు

పోచారం : అన్నోజిగూడలో సంబురాలు జరుపుకుంటున్న బంజారా యువకులు

శామీర్‌పేట : హోలీ జరుపుకుంటున్న చిన్నారులు